[2010] 1 S.C.R. 1063

దినేష్ జైస్వాల్

వర్సెస్

మధ్య ప్రదేశ్ రాష్ట్రము

(క్రిమినల్ అప్పీల్ నెం. 956/2005)

జనవరి 12, 2010

[హర్జిత్ సింఘ్ బేడి మరియు జె.ఎం. పంచల్, న్యాయమూర్తులు]

శిక్షా స్మృతి, 1860:

సెక్షన్లు 376, 323 మరియు 506 – మానభంగము – ఫిర్యాదుదారు సాక్ష్యముపై ఆధారపడి దోష నిర్ధారణ చేయబడింది – తీర్పు: ఎల్లప్పుడు చెప్పబడిన కథ ముందస్తుగా విశ్వాసము కలుగ చేస్తుందా అన్నది పరీక్ష – ఈ కేసు నందు, ఫిర్యాదుదారు చెప్పిన కథ ఏమంటే – ముద్దాయి తన తలపై మరియు చేతిపై టాంగితో కొట్టిన అనంతరము, మానభంగము చేసి  దని, మరియు ముద్దాయి వెళుతున్నప్పుడు ఆమె, అతని వద్ద నుండి టాంగిని లాక్కుని అతనికి గాయాలు చేసిందన్న కథ మాకు విశ్వాసము కలిగించుట లేదు – స్థలము వద్దుకు చేరుకున్న ఆమె కుమారుడు మరియు ఆమె బంధువు, ఆమెను బలపరుచలేదు మరియు వారు ప్రతికూలురుగా వెల్లడించబడినారు. ఆమె భర్త ఆమెతో పోలీసు స్టేషనుకు అనుసరించాడు, అతను న్యాయస్థానము నందు విచారించబడలేదు. వైద్యాధికా  మానభంగము యొక్క వాస్తవాన్ని ధృవీకరించలేకపోయినాడు – ఫిర్యాదుదారు కథనము ఏమంటే – ముద్దాయి 31 సంవత్సరముల యుక్త వయస్కుడు, తన కన్నా పెద్దదైన 42 సంవత్సరాల స్త్రీని లొంగదీసుకొన్నాడు అన్నది నమ్మశక్యము కాకున్నది – ఫిర్యాదుదారు చేతిపైన మూడు సాదాహరణమైన గాయాలు కనుగొనబడినవి, కానీ ముద్దాయి తలపైన తగిలిన ఆరు గాయములలో, ఒకటి తీవ్రమైనది – ముద్దాయి తాను తన యొక్క ఆవును తిరిగి రాబట్టుకొనుటకై ఫిర్యాదుదారు ఇంటికి పోయానని మరియు అక్కడ జరిగిన జగడములో వాళ్ళు ఇద్దరు గాయపడినారన్న ముద్దాయి కేసును దర్యాప్తు అధికారి ధృవీకరించలేదు – ఈ పరిస్థితులలో, ఫిర్యాదుదారిని యొక్క వాంగ్మూలమునకు కొంత ధృవీకరణ అవసరమున్నది – ఈ పరిస్థితుల దృష్ట్యా, ముద్దాయి యొక్క దోషిత్వ నిరూపణ మరియు అతనిని శిక్షించుటకై వెలువరించిన రెండు

దిగువ న్యాయస్థానముల తీర్పులను కొట్టివేసి, అతడిని విడుదల చేయడమైనది — ఫిర్యాదుదారిని యొక్క సాక్ష్య నమ్మకము గురుంచి.

*మోతీలాల్ వర్సెస్ మధ్యప్రదేశ్ రాష్ట్రం* 2008 (10) SCR 983 = (2008) 11 SCC 20 కు నిర్దేశింపబడింది.

కేసు లా రిఫరెన్స్:

2008 (10) SCR 983 సూచించబడింది పేరా 3

క్రిమినల్ అప్పీలు అధికార పరిధి: క్రిమినల్ అప్పీలు నెం.956/2005.

మధ్యప్రదేశ్ న్యాయస్థానము యొక్క జబల్పూర్ న్యాయ పీఠము యొక్క క్రిమినల్ అప్పీలు నెం.1365/1998, తేదీ:24.11.2003 నందలి తీర్పు మరియు ఉత్తర్వుల నుండి.

అప్పీలుదారు తరపున: రామేశ్వర్ ప్రసాద్ గోయల్.

ప్రతివాదుల తరపున: సి.డి.సింగ్; సన్నీ చౌదరి మరియు శశాంక్ ఎస్. పరిహార్.

న్యాయస్థానము యొక్క ఈ దిగువ ఉత్తర్వులు ప్రకటింపబడినవి.

## ఉత్తర్వు

ఈ అప్పీలు దాఖలు చేయుటకు ఈ క్రింది వాస్తవాలు దారి తీసినవి:

8 జూలై, 1987 నాడు సుమారు సాయంత్రము 4.00 గంటలకు, ఫిర్యాదు చేసిన స్త్రీ (PW-1) మగ్రోహార్ గ్రామము, రాంపుర్ నైకెన్ పోలీసు స్టేషన్ నందు గల తన ఇంటి యందు ఒంటరిగా ఉన్నది. అప్పీలుదారు, ఎవరైతే ఆమెకు తెలియునో, అతను ఇంటిలోని ప్రవేశించి మరియు తంగితో తలపైన మరియు చేతులపైన మూడు దెబ్బలు వేసిన అనంతరము ఆమెను మానభంగము చేసినాడు. తన రక్షణార్థము, ఫిర్యాదు చేసిన స్త్రీ, అప్పీలుదారు నుండి తంగిని గుంజుకొని, అతడు గది విడిచి వెళుతున్నప్పుడు అతని తలపైన చాలా గాయాలు చేసింది. గాయాల ఫలితంగా ఇద్దరు కూడా స్పృహ కోల్పోయినారు. ఈ లోపు, ఫిర్యాదు చేసిన స్త్రీ యొక్క భర్త, సంపత్, ఆ స్థలమునకు వచ్చినాడు, అప్పుడు ఆమె అతనికి ఏమి జరిగిందో చెప్పింది. ఆమె బాబూలాల్ (PW-2), తన కుమారుడు మరియు ఒక దూరపు బంధువు-శివ్ బలక్ (PW-3), మరియు వారంతా చాలా మందితో ఆ

స్థలమునకు వచ్చినారు. తదుపరి, ఫిర్యాదు చేసిన స్త్రీ, తన భర్త సంపత్, బాబూలాల్ మరియు పైన తెలిపిన వారితో కలసి ప్రాథమిక సమాచారాన్ని (ఎక్షిబిట్ P-1) అదే రోజు సాయంత్రము 7.30 గంటలకు ఫోలిక్ చౌకీ ఖద్దీ నందు దాఖలు చేసినారు. ఫిర్యాదుదారుని కూడా వైద్య పరీక్షకు పంపినారు మరియు అది మరుసటి రోజు డా.కల్పనా రవి (PW-6) చే పరీక్షింపబడి, తాను, ఆమెపై మూడు గాయాలను కనుగొన్నది, ఇంకా ఆమె 42 సంవత్సరముల వివాహిత అని, మరియు ఇటీవలి లైంగిక గొడవ గురుంచి స్పష్టమైన అభిప్రాయము ఇచ్చుటకు వీలు కాదని తెలిపింది. అప్పీలుదారు డా. ఎస్.బి. ఖరే (PW-6) చేత కూడా పరీక్షింపబడి, అతని యొక్క నివేదిక Ex. P-6/A ఆరు గాయాలు వెల్లడించింది, అందు గాయము నెంబరు 6, అతని దంతము పడిపోయినందు వలన అది తీవ్రమైంది. దర్యాప్తు ముగించిన అనంతరము భారతీయ శిక్షాస్మృతి యందలి సెక్షన్ 376, 323 మరియు 506 ప్రకారము శిక్షింపబడే నేరములకు నేరారోపణ పత్రము తయారు చేయబడింది. అప్పీలుదారు నేరములను తిరస్కరించినందు వలన, అతని పైన విచారణ చేయబడింది. విచారణ సమయము నందు, PW-2 మరియు 3, బాబూలాల్ మరియు శివ్బలక్, ఫిర్యాదుదారుని యొక్క కుమారుడు మరియు బంధువు, ఎవరైతే, ఆరోపింపబడిన మానభంగము తరువాత, అట్టి స్థలానికి చేరినరో, వారు ప్రతికూ వెల్లడి చేయబడి, ఫిర్యాదుదారుని కథనానికి విరుద్దంగా సాక్ష్యము చెప్పినారు. కానీ, విచారణ న్యాయస్థానము, డా. కల్పనా రవి (PW-5) యొక్క అభిప్రాయము – ఫిర్యాదుదారు వివాహిత స్త్రీ అని అందువలన ఇటీవలి లైంగిక సంభోగము గూర్చి ఎలాంటి స్పష్టమైన అభిప్రాయము, యివ్వలేమన్న దానిని ఆమోదించినప్పటికీ, ఫిర్యాదుదారు యొక్క ఏకైక సాక్ష్యముపై ఆధారపడి, అప్పీలుదారుని భారతీయ శిక్షా స్మృతి యందలి సెక్షన్ 376 ప్రకారము 10 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు ఇతర నేరములకు సంబంధించి ఇతర సమయముల కారాగార శిక్ష విధించింది. ఉన్నత న్యాయస్థానము అప్పీలును కొట్టివేసి శిక్షను ధృవపరిచింది. ప్రత్యేక అనుమతి అనుగ్రహించిన అనంతరము ఈ విషయము ముందు ఉంచబడింది.

వాదనలు ఆలకించు సమయము యందు, అప్పీలుదారు న్యాయవాది మూడు వాదనలు లేవనెత్తినాడు. అతడు, ముఖ్యమైన ఇద్దరు సాక్షులు, ఇద్దరు ఫిర్యాదుదారు బంధువులు, ఆమె కుమారుడైన బాబూలాల్ తో సహా, వారు ప్రతికూలురు వెల్లడింపబడినాడు, మరియు ఫిర్యాదుదారు యొక్క కేసును సమర్ధించలేదు మరియు అమె యొక్క కథనము, ప్రాధాన్యతకు దూరంగా ఉన్నందు వలన, అది నమ్మశీలుగా లేదు. సమర్దించవలసిన వైద్య సాక్ష్యం, అది కూడా డా.కల్పనా రవి మానభంగము నిశ్చయంగా లేదని చెప్పడము వలన సందేహాస్పందమయింది.

చివరిగా, అప్పీలుదారుడు, తన యొక్క ఆవును రాబట్టుకొనుటకై, ఫిర్యాదుదారు ఇంటికి వెళ్ళినాడని, అక్కడ వారిద్దరి మధ్య జరిగిన గొడవలో, ఇరువురు గాయముల పాలైనారని, ఆ తరువాత మానభంగము కేసు నందు తప్పుడుగా ఇరికించబడినదని తన యొక్క రక్షణ వాదాన్ని నొక్కి వక్కాణించినాడు. తన యొక్క వాదనకు ప్రాముఖ్యతను ఇచ్చుటకై గౌరవనీయ న్యాయవాది డా. ఎస్.బి. ఖరే (PW-6) యొక్క వైద్య సాక్ష్యమునకు సూచన చేసినాడు.

శ్రీ సి.డి. సింగ్, ప్రతివాది-రాష్ట్రము యొక్క గౌరవ న్యాయవాది, ఏది ఏమైనా, ఫిర్యాదు యొక్క కేసు నమ్మవలసి వుందని, దానికి సహాయంగా తాను ఈ న్యాయస్థానము యొక్క (మోతీలాల్ వర్సెస్ మధ్యప్రదేశ్ రాష్ట్రం) 2008 SCC (Vol.11) 20, తీర్పు పైన ఆధారపడినాడు. అంతే కాక సాక్ష్యాలు అప్పీలుదారు ఫిర్యాదుదారుని ఇంటి వద్ద నుండి నిర్బందములోనికి తీసుకోబడినది, అది మానభంగము యొక్క వాస్తవాన్ని స్పష్టముగా రుజువు చేస్తుందని నివేదించినాడు.

మేము కక్షిదారుల యొక్క న్యాయవాదుల వాదనలను సుదీర్ఘంగా అలకించినాము. మేము ఈ కేసు అసాధారణమైనదిగా భావిస్తున్నాము. అప్పీలుదారు, ఫిర్యాదుదారు యొక్క ఇంటిలో ఉన్నాడన్న వాస్తవాన్ని రెండువైపుల వారు ఒప్పుకున్నారు. అభియోగదారుల యొక్క కథనము, ఆ 31 సంవత్సరముల యుక్త వయస్కుడు, తన కన్నా ఎక్కువ వయసు గల స్త్రీచే లొంగదీయబడ్డాడు అనుటను నమ్ముటకు కష్టంగా ఉంది. అప్పీలుదారు గాయపడ్డ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. చేతి యొక్క కుడివైపున పగిలిన గాయము 1.5 cm x 1/5 cm ఆకారములో.
2. కుడి చేతికి పై భాగమున ఒక వాచిన గాయము – 1.5 cm x 1 inch" ఆకారములో.
3. ఎడమ మోచేతి పైన ఒక వాచిన గాయము – ½" x ½" ఆకారములో.

ముద్దాయి యొక్క గాయములు క్రింద ఇవ్వబడినవి:-

1. తల యొక్క మధ్య భాగమందు ఒక వాచిన గాయము ½" x ½ cm x 1 cm ఆకారములో.

2. తల యొక్క ముందు భాగమునందు పగిలిన గాయము 1” x ½ cm x 3 mm ఆకారములో.

3. తల కుడి భాగములో పగిలిన గాయము ½” x ½” cm x 3mm ఆకారములో.

4. వాచిన గాయము ½” x ½” ఆకారములో.

5. గదవ పైన వాచిన గాయము 1” x ½” ఆకారములో.

6. ముందరి రెండు మధ్య దంతాలు మరియు పై దవడ యొక్క కోర దంతములు పగిలి పైపూత వాచింది.

6వ నెంబరు గాయము తీవ్రమైనది. ఫిర్యాదుదారు ప్రకారము, మానభంగ సమయము నందు అప్పీలుదారునికి తాను ఈ గాయములు చేసినట్లుగా చెప్పింది, మరియు తదుపరి ముద్దాయి తనకు మూడు సాధారణ గాయాలు చేసినట్లుగా చెప్పింది, కానీ తాను ఆమె ఇంటికి తన ఆవును తీసుకురావటానికి పోయినాడని, అప్పుడు వారి మధ్య జరిగిన గొడవలో తాము ఇద్దరు గాయపడ్డారని అప్పీలుదారుని కేసు. ఏది ఏమైనా దర్యాప్తు అధికారి, అప్పీలుదారు యొక్క వాంగ్మూలానికి, ఫిర్యాదుదారు యొక్క కథనము నుండి కొంత ధృవీకరణను పరిశీలించలేదు. ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఘటనా స్థలనికి చేరుకొన్న ఆమె కుమారుడు బాబూలాల్ మరియు శివ్బలక్, ఒక బంధువు, వారు ఇద్దరు ప్రతికూలముగా వెల్లడి చేయబడి, ఫిర్యాదుదారుని బలపరుచలేదు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వెళ్లినప్పుడు తనతో పాటు వచ్చిన తన భర్త సంపత్, సాక్షి బోనులోని ప్రవేశించలేదు మరియు వైద్యుడు మానభంగము యొక్క నిజాన్ని ధృవీకరించలేదు.

శ్రీ సి.డి. సింఘ్, కొన్ని అసామాన్య కేసులలో తప్ప, మిగతా సందర్భము నందు ఫిర్యాదుదారుని సాక్ష్యము నమ్మవచ్చు అనుటకు మోతీలాల్ కేసు (పైన పేర్కొన్న) పైన ఆధారపడినాడు. ఈ ప్రతిపాదన గురుంచి ఎలాంటి గోడవ లేదు (దీనిని ఈ న్యాయస్థానము ఎన్నో మార్లు నొక్కి చెప్పింది), కానీ ఆమె కథలోని అసంభావ్యతలతో నిమిత్తము లేకుండా ఫిర్యాదుదారుని కథనమును నమ్మవలెనని వాదన ఎప్పుడూ ఆమోదింపబడలేదు. చెప్పబడిన కథనము ప్రథమంగా

విశ్వాసము కలుగుటకు స్ఫూర్తినిస్తుందా అని ఈ పరీక్ష. కానీ, మా అభిప్రాయము నందు ప్రస్తుత వాజ్యము నిజంగా అసాధారణమైనదే.

ఇంతకు ముందే పైన చెప్పిన విధంగా, మా అభిప్రాయమందు, ఫిర్యాదుదారు యొక్క కథనము విశ్వసించుటకు స్ఫూర్తినిచ్చుట లేదు. అందువలన మేము అప్పీలును అనుమతిస్తున్నాము, ప్రశ్నించబడిన తీర్పును కొట్టివేసి, అప్పీలుదారుని విడుదల చేయమని ఆదేశిస్తున్నాము.

అప్పీలు అనుమతించబడినది.

అనువదించిన ఆంగ్ల పుటలు: 6

సంబంధిత తెలుగు పుటలు: 9

అనువాదకుడు: BVS